www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 9 సెప్టెంబర్ 2025



అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి - కడప : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సభా భవన్ సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్‌ఒ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులను సూచించారు. ఎవరైనా అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.

కడప నగరంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న వ్య.కా.స నాయకులు



అట్టహాసంగా వ్య.కా.స జాతీయ సమావేశాలు ప్రారంభం

- ఎర్రజెండా రెపరెపల మధ్య భారీ ర్యాలీ, బహిరంగ సభ
- చూపరులను ఆకట్టుకునేలా చెక్కభజన, నృత్యాలు
- ర్యాలీ పొడవునా విప్లవగీతాలు, జానపద గేయాలాపన
- వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు హాజరు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం సమావేశాలు ఎంతో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి కడప నగరంలోని హరిత హోటల్ ప్రాంగణం నుంచి ప్రారంభమైన ర్యాలీ కోటిరెడ్డిసర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, ఏడురోడ్ల కూడలి, జ్యోతిరావు పూలే సర్కిల్ మీదుగా పాతబస్టాండు వరకూ సాగింది. ర్యాలీ పొడవునా వ్యవసాయ కార్మికుల ముందుభాగాన చెక్కభజన కళాకారులు ఆలపించిన విప్లవ గీతాలు, వినూత్ననృత్యాల ప్రదర్శనలు చూపరులను అలరించాయి. చెక్కభజన బృందం వెనుకభాగాన అఖిల భారత వ్యవసాయ కార్మిక, రైతు సంఘాలకు చెందిన పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు భారీ బ్యానర్‌ను చేతబట్టుకుని భారీర్యాలీ ప్రదర్శనగా ముందుకు సాగారు. ముందు వరుసలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, మలి వరుసలో మహిళలు, చివరి వరుసలో పురుషులతో కూడిన పటాలం ప్రదర్శన సైనిక కవాతును తలపించేలా సాగింది. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జి.శివకుమార్ జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులను పరిచయం చేస్తూ బహిరంగ సభ వేదికపైకి ఆహ్వానించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ సభాధ్యక్షత వహించి సభను జయప్రదంగా నిర్వహించారు. బహిరంగసభ వేదిక నుద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ, రాష్ట్ర నాయకులు ప్రసంగం అనంతరం ప్రసంగ సారాంశాన్ని వివరించడం, తరువాత వారిని ప్రసంగించే అవకాశాల్ని వరుస క్రమంలో కల్పించారు. జాతీయ, రాష్ట్ర నాయకుల ప్రసంగాలు కార్మికులు, ప్రజలను ఆకట్టుకున్నాయి. చివరన జిల్లాకు చెందిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘం ఎంతో ప్రశంసనీయమైన పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 14 పోరాటాలు నిర్వహించగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం తొమ్మిది భూపోరాటాలను నిర్వహించిన ఘనత దక్కించుకుందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పోరాటాలు నిర్వహించడానికి అవసరమైన అనుభవం గడించిందని తెలిపారు. జిల్లాలో సమగ్ర భూ పంపిణీ, ఉపాధి హామీ, జిల్లా సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం అనే అంశాలపై జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో చర్చిస్తామన్నారు. అనంతరం భవిష్యత్ ప్రణాళికలను రూపకల్పన చేసుకుని వాటి అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మంగళ, బుధవారాలు 22 రాష్ట్రాలకు చెందిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల పోరాట అనుభవాల సమీక్షించుకుని భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. సమావేశంలో 22 రాష్ట్రాలకు చెందిన 200 మంది వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ, రాష్ట్ర నాయకులు, జిల్లా నలుమూలల నుంచి పెద్దఎత్తున వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



బహిరంగ సభలో పిఎన్ఎం కళాకారుల నృత్య ప్రదర్శన



బహిరంగ సభకు హాజరైన నాయకులు, వివిధ సంఘాల కార్మికులు



ర్యాలీలో నేనుసైతం అంటున్న చిన్నారులు



ర్యాలీలో జానపద కళాకారుల నృత్య ప్రదర్శన



బహిరంగ సభలో ఐక్యతను చాటుతున్న జాతీయ నాయకులు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఆర్థిక, విద్యా రంగ సమస్యలపై

రణభేరి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కడప అర్బన్

ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ఆర్థిక, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరుతూ ఈనెల 15 నుంచి 19 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న యుటియఫ్ రణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు పిలుపు నిచ్చారు. సోమవారం యుటిఎఫ్ భవన్‌లో రణభేరి కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యకు పరిష్కారం చూపడం లేదని, బదిలీలు, ప్రమోషన్లు పూర్తయి మూడు నెలలు కావస్తున్నా ఉపాధ్యాయులు ఇంకా పాత స్థానాల్లో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. 3 నెలలుగా మినిమం టైం స్కేలు టీచర్లకు జీతాలు లేకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినా ప్రపంచబ్యాంక్, సాల్ట్ పథకం రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా 3వ వంతు ప్రైమరీ స్కూళ్లు ఇప్పటికే సింగిల్ టీచర్ స్కూళ్లుగా మారిపోయాయని చెప్పారు. సగంపైన హైస్కూళ్లు సింగిల్ సబ్జెక్టు టీచరు స్కూళ్లుగా తయారయ్యాని తెలిపారు. నాణ్యమైన విద్యనందిస్తామని చెబుతూనే ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రయివేటుకు తరలిపోయేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారని విమర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే 'యోగాంధ్ర', 'మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్' అంటూ బోధనకు ఆటంకం కలిగించే పని కావాలని చేస్తున్నారని ఆరోపించారు. ఎన్‌రోల్‌మెర్ డ్రైవ్ కు పిలుపు ఇచ్చి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేయడం, అదే సమయంలో ట్రైనింగ్ పేరుతో ఉపాధ్యాయులను బడికి దూరం చేసశారని చెప్పారు. నిరంతరం బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులను ఊపిరి అడకుండా చేస్తున్నారని వాపోయారు. ఆన్‌లైన్, ఆప్‌లోడింగ్ కార్యక్రమంగా 'విద్యాశక్తి' కార్యక్రమాన్ని మార్చివేసి, స్వచ్ఛందం అంటూనే ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. పరీక్షల మూల్యాంకనాన్ని ఉపాధ్యాయులకే పరీక్షగా మార్చేశారన్నారు. 12వ పిఆర్‌సి ఊసే లేదని, ఈ కాలంలో కనీసం ఒక్క డిఎ కూడా ఇవ్వకపోగా, వేలాది కోట్లుగా పేరుకుపోయి బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆర్థిక సమస్యలతో బాటు విద్యారంగ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ఉపాధ్యాయులు స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధనపై కేంద్రీకరించే పరిస్థితులను కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, కార్యదర్శులు సి.వి.రమణ, చెరుకూరి శ్రీనివాసులు, ఎస్.ఏజాస్ అహ్మద్, శివప్రసాద్, సుదర్శన్, జి.గోపీనాథ్, కె.సుధాకర్, సరస్వతి పాల్గొన్నారు.

ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి- కడప అర్బన్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించే ఫిర్యాదులు పునరావృతం కాకుండా క్షేత్ర స్థాయిలో విచారించి శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఎస్‌పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలు మూలల నుంచి వచ్చిన 121 మంది పిర్యాదుదారులతో ఎస్‌పి ముఖాముఖి మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదుల గురించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారించి బాధితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మహిళా పిఎస్ డిఎస్‌పి ఇ.బాలస్వామి రెడ్డి, డిటిసి డిఎస్‌పి అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

మార్కెటింగ్ శాఖ ఏడీకి షోకాజ్ నోటీసులు

ప్రజాశక్తి - కడప

మార్కెటింగ్ శాఖ ఏడీకి కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. తన విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి నందుకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ నోటీసులో పేర్కొన్నారు. రెండు రోజుల లోపల సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సెమినార్ పోస్టర్ విడుదల

ప్రజాశక్తి -కడప అర్బన్

కడప యుటిఎఫ్ భవన్‌లో ఈనెల 10న సాయంత్రం 5.30 నిర్వహించే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల సెమినార్‌ను జయప్రదం చేయాలని సేవ్ పబ్లిక్ సెక్టర్ కమిటీ కన్వీనర్ రఘునాథరెడ్డి, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ సంఘాల సమన్వయ కమిటీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, అజీజ్, అవధానం శ్రీనివాస్, లక్ష్మీ రాజా, మహేష్, జగదీష్, లలిత పిలుపునిచ్చారు. ఎల్‌ఐసి యూనియన్ కార్యాలయ ఆవరణలో సెమినార్ పోస్టర్ విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయివేటీకరణ, డిజిటలైజేషన్, ఆటోమేషన్ విధానాలు ప్రభుత్వ రంగ సంస్థలు, విద్య, మరియు ప్రజారోగ్య రంగాలపై బహుముఖ ప్రభావం చూపిస్తున్నాయని అన్నారు. సాధారణ బీమా సంస్థల విలీనాన్ని చేయని ప్రభుత్వం, బ్యాంకులను సంఘాలు వ్యతిరేకిస్తున్నా విలీనం చేస్తున్నాయని అన్నారు. విద్యా ఆరోగ్య రంగాలకు కేటాయింపులు తగ్గాయని చెప్పారు. స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం వెనక్కు తగ్గడం లేదని తెలిపారు. అన్ని అంశాలను చర్చించే సెమినార్‌లో ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పాల్గొన్నాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అక్బర్ బాషా, అయ్యవారు రెడ్డి, వారిజాతమ్మ, రాజు, కుమార్, కిషోర్, సాదక్ పాల్గొన్నారు.

59వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

ప్రజాశక్తి కడప అర్బన్ :

వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో కడప కోటి రెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం 59వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.సలీం బాషా అధ్యక్షత వహించారు. 'అక్షరం మనిషిని వెలుగులోకి నడిపించే దీపస్తంభం' అని ఆయన ప్రేరణాత్మకంగా పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ మాట్లాడుతూ స్త్రీ చదువుకుంటే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. విశిష్ట అతిథి గా హాజరైన రెవెన్యూ అధికారి యం. విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టిలో స్త్రీ విద్య, విజన్, టెక్నాలజీ, డిజిటల్ లిటరసీపై ఆలోచనలు పంచుకుని, సమాజంలో ప్రతి ఒక్కరూ అక్షరాస్యత సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా ఉప విద్యా శాఖ అధికారి జి. రాజగోపాల్ రెడ్డి వయోజన విద్యాశాఖ విధి విధానాలను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, నృత్య పోటీలలో విజేతలైన విద్యార్థినులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

యూరియా పంపిణీ

ప్రజాశక్తి - వల్లూరు : మండలంలోని తప్పెట్ల, వల్లూరు, ఆది నిమ్మయపల్లి, బాలు గారి పల్లి గ్రామాల రైతులకు సోమవారం యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమలాపురం వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలోని 465 మంది రైతులకు 21 మెట్రిక్ టన్నులు యూరియా పంపిణీ చేశామన్నారు. మండలంలోని ప్రతి రైతుకు అందేలా చూస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో తహాశీల్దార్ శ్రీవాణి, ఎస్‌ఐ పెద్ద ఓబన్న, వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం ఫిజియోథెరపీ

ప్రజాశక్తి- కడప అర్బన్

ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా స్థానిక రాజీవ్ మార్గ్ వద్ద ఉన్న విద్యాసాగర్ హాస్పిటల్‌లో విద్యాసాగర్ ఆర్థరైటిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం ఫిజియోథెరపీ' అంశంపై సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ ఏ రంగంలో ఉన్న వారికైనా వయసుతోపాటు శారీరకంగా, మానసికంగా అనేక మార్పులు సంభవిస్తాయని తెలిపారు. ముఖ్యంగా ఎముకలు, కండరాలు, కీళ్లల్లో చాలా మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. కండరాలు, నరాల పట్టుత్వం తగ్గడం, ఎముకలు గుల్ల బారడం, కీళ్ల అరుగుదల, ఇటువంటి పరిస్థితుల్లో దైనందిన జీవితంలో తీవ్రమైన సమస్యలకు గురికాకుండా ఉండాలంటే చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. కొన్ని సమస్యలు వచ్చినప్పుడు ఆపరేషన్ అంతవరకు వెళ్లకుండా ఫిజియోథెరపీ ద్వారా నివారించవచ్చని తెలిపారు. పముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ నేడు ఫిజియోథెరపీలో అధునాతనమైన చికిత్స పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. కొన్ని పరికరాలు ఉపయోగించి శాస్త్రీయంగా నొప్పి నివారణ చర్యలు చేయవచ్చని చెప్పారు. ఫిజియోథెరపిస్టుల సమక్షంలో కొన్ని శారీరక వ్యాయామాలు సాధన చేయడం ద్వారా ఎముకలు, కండరాలు, కీళ్లకు సంబంధించిన సమస్యల నుంచి శాశ్వత పరిష్కారాలను పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ డయాబెటాలజిస్ట్ డాక్టర్ శ్రీ లక్ష్మి, ప్రజలు, విద్యాసాగర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బిడ్డతో పాటు తల్లికీ చదువు

ప్రజాశక్తి-కాశినాయన

బిడ్డతో పాటు తల్లికీ అక్షర జ్ఞానం అవసరమని రెడ్డి కొట్టాల ఎస్‌టి కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక పేర్కొన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా సోమవారం కాలనీలోని ఉపాధ్యాయురాలు ఒక సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇల్లాలి చదువే ఇంటికి వెలుగు అన్న నానుడిని నిజం చేయాలనే తపనతో తన దగ్గర చదువుకునే విద్యార్థుల తల్లులకు అక్షరజ్ఞానం కలిగిస్తే అది వారితో పాటూ వారి పిల్లల విద్యాభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. అందుకే రోజూ పాఠశాల పనిగంటల అనంతరం ఒక గంటపాటు వారికి చదువు చెప్పాలనే సంకల్పం తీసుకున్నట్లు చెప్పారు. నిరక్షరాస్యులైన పదిమంది మహిళలను ఎంపిక చేసుకుని వారికి పలకలు, బలపాలు పంపిణీ చేశారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నెమళ్లదిన్నె రాధిక మహిళల చదువుకు శ్రీకారం చుట్టడంపై రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, ఎస్‌టియు నాయకులు రవీంద్రబాబు, ప్రదీప్ హర్షం వ్యక్తం చేశారు. ఇంతటి మహత్తరమైన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆమెను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు



మహిళలకు అక్షరాభ్యాసం చేయిస్తున్న టీచర్ రాధిక

వేధింపులే తప్ప అభివృద్ధి శూన్యం : వైసిపి

ప్రజాశక్తి - కడప

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో రాజకీయ వేధింపులు తప్ప అభివృద్ధి ఎక్కడా కనిపించలేదని మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా పేర్కొన్నారు. సోమవారం కడప నగర వెస్ట్ జోన్ వైసిపి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం 'బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ' కార్యక్రమం కడప న్యూ సంఘం కళ్యాణ మండపంలో నిర్వహించారు. సమావేశాన్ని వెస్ట్ జోన్ అధ్యక్షులు నాగ మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్నా, ఒక్క అభివృద్ధి పనికీ నాంది పలికిన దాఖలాలేదు అన్నారు. ప్రజల నమ్మకాన్ని తాకట్టు పెట్టి, అబద్ధపు మాటలతో పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి నేతలకు ప్రజల సమస్యల కన్నా పదవుల పట్ల మక్కువ ఎక్కువ అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి 50కి 50 స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మహిళా నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అనంతపురంపై చిత్తూరు జట్టు విజయం

ప్రజాశక్తి - కడప

వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహించిన మ్యాచ్‌లో అనంతపురంపై 8 వికెట్ల తేడాతో చిత్తూరు జట్టు ఘన విజయం సాధించింది. మొదటి ఇన్నింగ్స్ లో అనంతపురం జట్టు 180 పరుగులు చేసింది. ఐదు వికెట్ల నష్టానికి 132 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 55.3 ఓవర్లలో 211పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని తేజ రెడ్డి అద్భుతంగా బ్యాటింగ్ ప్రదర్శించి 106 పరుగులు (సెంచరీ) చేశాడు. అనంతపురం జట్టులోని ప్రమోద్ కుమార్ 3, ప్రవీణ్ కుమార్ 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన అనంతపురం జట్టు 46.2 ఓవర్లలో 142 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని నిచ్చై 47, ప్రవీణ్ కుమార్ 32 పరుగులు చేశారు. చిత్తూరు దట్టులోని అచ్యుతానంద అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి ఐదు వికెట్లు తీసుకున్నాడు. రెడ్డి ప్రకాష్ రెండు, సాయి తేజ రెడ్డి రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన చిత్తూరు జట్టు 14.5 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

రూ.5.14 కోట్లతో సిసి రోడ్లు

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

రూ.5.14 కోట్ల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సహకారంతో ఈ నిధులు సమకూరాయి. గంగపేరూరు పంచాయతీ పరిధిలోని చిన్నకొత్తపల్లి గ్రామంలో రోడ్ల పనులను ప్రారంభించారు. మహిళా నాయకులు మామిడి శశికళ, కొత్తపల్లి మహాలక్ష్మి కొబ్బరకాయ కొట్టి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండలశాఖ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, చెరువు చైర్మన్ కట్ట వెంకటరమణ, కే. సుబ్బరాయుడు, వి. వెంకటేశు, టీ. మధుసూదన్, బి. శ్రీనివాసులు, స్కూల్ చైర్మన్ రాజేష్, ఎన్. వెంకటసుబ్బయ్య, మల్లికార్జున, ఎస్. విశ్వనాథ్ తో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

అవార్డు రావడం అభినందనీయం

ప్రజాశక్తి - కడప : ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి) కడప వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం.వి. సురేష్ బాబుకు రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు 2025 లభించడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్, అధ్యాపకులు అన్నారు. సోమవారం ఎం.వి. సురేష్ బాబును కళాశాల ప్రిన్సిపల్, వృక్ష శాస్త్ర విభాగం అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి అభినందించారు. వృక్ష శాస్త్ర విభాగంలో సురేష్ బాబు చేసిన పరిశోధనలు, అత్యుత్తమైన విద్యాబోధన వంటి అంశాలు మొదలైన వాటి వల్ల ఆయనకు ఈ అవార్డు లభించిందని ప్రిన్సిపల్ అన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధిలో కూడా సురేష్ బాబు తన వంతు సహాయ సహకారాలు నిరంతరం అందజేస్తూ కళాశాల ప్రగతికి తోడ్పడుతున్నారని తెలిపారు. వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎన్.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తన సహచర అధ్యాపకుడు సురేష్ బాబుకి రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పి శివరామకృష్ణ, డాక్టర్ నీలయ్య, డాక్టర్ కె. నాగరాజు డాక్టర్ వెంకటసుబ్బయ్య ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - కడప : మహాలయ పక్షాలను పురస్కరించుకొని సోమవారం టిడిపి తొగట వీర క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు మడక చక్రధర్ కడప నగరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పేదలకు, వికలాంగులకు, అనాథలకు స్వయంగా వారి దగ్గరికి వెళ్లి అన్నదానం చేశారు.

యుఎస్ఎ జర్నల్‌కు సుధాకర్‌రెడ్డి ఎంపిక

ప్రజాశక్తి - కడప

గవర్నమెంట్ కాలేజ్ ఫర్ మెన్ (అటానమస్)లో ఫిజిక్స్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (యుఎస్ఎ) సైన్స్ పబ్లిషింగ్ గ్రూప్ నిర్వహిస్తున్న జర్నల్ ఆఫ్ ఫోటోనిక్ మెటీరియల్స్ అండ్ టెక్నాలజీకి ఎడిటోరియల్ బోర్డు సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రమేష్, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి. వెంకట సుబ్బయ్య, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం. సురేష్ బాబు, ఎన్‌సిసి అధికారి డాక్టర్ ఆర్. నీలయ్య, బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది డాక్టర్ సుధాకర్ రెడ్డిని అభినందించారు.

లలితకళా విభాగం స్కాలర్‌కు అరుదైన గౌరవం

ప్రజాశక్తి- కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం లలితకళా విభాగం రీసెర్చ్ స్కాలర్ సుజాతకు 2026, మేలో స్పెయిన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ సెమినార్‌కు ఆహ్వానం అందింది. సదస్సు నిర్వాహకులు ఫెర్నాండెజ్ ఇ - మెయిల్ ద్వారా ఆమెను ఆహ్వానించారు. ఈ పర్యటనకు అయ్యే ప్రయాణ, వసతి, వీసా ఖర్చులు నిర్వాహకులు భరిస్తారని తెలిపారు. ప్రస్తుతం సుజాత లలిత కళాశాఖ విభాగాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయ రావు మార్గదర్శకత్వంలో 'విజయనగర పెయింటింగ్స్' మీద పరిశోధన చేస్తున్నారు. పరిశోధనలో భాగంగా 'తిరుపరట్టికుంద్రం ఆలయంలోని ఉన్న జైన్ కుడ్యచిత్రాల'పై రీసెర్చ్ గైడ్‌తో సంయుక్తంగా ప్రచురించిన పేపర్ ఆధారంగా నిర్వాహకులు ఆమెను ఆ సదసు లో ప్రారంభ సమావేశంలో ప్రసంగించవలసింది గా ఆహ్వానించారని డాక్టర్ కోట మృత్యునజయ రావు తెలిపారు. సుజాత ఎంపిక పట్ల యూనివర్సిటీ విసి ఆచార్య అల్లం శ్రీనివాస రావు, ప్రిన్సిపల్ ఆచార్య టి.శ్రీనివాస్, రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ, అధ్యాపకులు సి.హెచ్. వెంకటేష్, బి.చినరాయుడు, బి.ఈరప్ప, చంటి సూరి, ఎం.వాసవి హర్షం వ్యక్తం చేశారు.



సమావేశంలో వ్యవసాయ, ఉద్యానశాఖాధికారులు

అర్హులైన రైతులందరికీ బిందు సేద్యం పరికరాలు

ప్రజాశక్తి - తొండూరు

అర్హత ఉన్న ప్రతి రైతుకూ బిందు సేద్యం పరికరాలు అందేలా చూస్తామని వ్యవసాయ శాఖ పీడీ వెంకటేష్‌రెడ్డి తెలిపారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో తొండూరు రైతు సేవా కేంద్రంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన వెంకటేష్‌రెడ్డి మాట్లాడుతూ 10 ఎకరాలు ఉన్న రైతులకు 90 శాతం, 5 ఎకరాలు ఉన్న ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం రాయితీ ఉంటుందన్నారు. స్ప్రింక్లర్ పైపులు 50 శాతం రాయితీతో ఇస్తామన్నారు. కట్టుదిట్టమైన పద్ధతి ప్రకారంగా అమలు జరుగుతుందన్నారు. రైతుకు అవసరం ఉన్నచోటే భూమిలోనే ముందుగా సర్వే నిర్వహించి, అక్కడికక్కడే బిందు సేద్య పరికరాలను పరుచుకోవాలని సూచించారు. అలా చేయని పక్షంలో రైతులకు, సంబంధిత కంపెనీ డీలర్లకు కూడా భారీ జరిమానాలు తప్పవని ఆయన హెచ్చరించారు. మెరుగైన దిగుబడుల కోసం రైతులకు పలు సూచనలు చేశారు. పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. రైతుల సమస్యలను సమయానికి పరిష్కరించే విధంగా కృషి చేయాలని, పంటల పర్యవేక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని ఆయన సూచించారు.

108 సేవలను వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఆపదలో ప్రాణాలను రక్షించే పరికరాలు కలిగిన 108 సేవలను ప్రజలు ఆపత్కాలంలో వినియోగించుకోవాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. సోమవారం ఆయన చేతుల మీదుగా భవ్య హెల్త్ సర్వీస్ ప్రయివేట్ లిమిటెడ్ అడ్వాన్స్ లైఫ్ సేవ్ 108 వాహనం డిస్ట్రిక్ట్ మేనేజర్ సుబ్రమణ్యం, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ మహేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 108 సేవలు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. జిల్లా మేనేజర్ సుబ్రమణ్యం, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ మహేష్ మాట్లాడుతూ వెంటిలేటర్ సదుపాయం లైఫ్ సేవ్ అన్ వీల్స్ అన్న ధోరణితో ప్రత్యేకంగా అమర్చారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాఘవరెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు కృష్ణయ్యకు సన్మానం

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కృష్ణయ్య ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపిక కావడం పట్ల సోమవారం మైదుకూరు తాలూకా ఏపి ఎన్‌జిఒ తాలూకా యూనిట్ సెక్రెటరీ ఎం.రాఘవయ్య, ఉపాధ్యక్షుడు పి.రాజన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపి ఎన్‌జిఒ నేతలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీశ, ఉపాధ్యాయులు రాధమ్మ, అనిత, శోభన్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన జీవనానికి అక్షరాస్యత పునాది

ప్రజాశక్తి - వేంపల్లె

విలువలతో కూడిన జీవన విధానానికి అక్షరాస్యత పునాది లాంటిదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర పేర్కొన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత వారోత్సవాలు సందర్భంగా సోమవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అక్షరాస్యత ముఖ్యమన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ సాంకేతిక రంగంలో కలిగే మార్పులకు అనుగుణంగా అక్షరాస్యతను పెంపొందించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. అనంతరం విద్యార్థులచే అక్షరాస్యత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబులరెడ్డి, డాక్టర్ సి.మల్లేశ్వరమ్మ అధ్యాపకులు వినోద్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ముద్దమందారం పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని కస్తూర్బా బాలికల పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం ముద్దమందారం (రుతుక్రమం)పై అవగాహన అనే పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిసిడిఒ ఆరోగ్య మేరీ మాట్లాడుతూ ప్రభుత్వం బాలికలకు ఉపయోగపడే అన్ని అంశాలతో కూడిన అవగాహన పుస్తకాన్ని పంపిణీ చేయడం మంచి విషయమన్నారు. బాలికలు ఈ పుస్తకాన్ని క్షుణ్ణంగా చదవాలన్నారు. తద్వారా ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంపొందించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు రవిశంకర్, వంశీకృష్ణ, ప్రిన్సిపల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేష్మ క్లీనికల్ ల్యాబరేటరీ సీజ్

ప్రజాశక్తి - దువ్వూరు

అందిన ఫిర్యాదు మేరకు డిప్యూటీ డిఎంహెచ్ఒ వి.మల్లేష్ బృందం సోమవారం నిర్వహించిన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమతులేకుండా నిర్వహిస్తున్న రేష్మ క్లీనికల్ ల్యాబ్‌ను గుర్తించి సీజ్ చేశారు. కనీస నిబంధనలు కూడా పాటించకుండా ఉన్నట్లు గుర్తించారు. ప్రజలకు అధిక ధరల పట్టిక ప్రదర్శించకపోవడం, ల్యాబ్‌లో ఉండాల్సిన కనీస పరికరాలు లేకపోవడం గమనించారు. ఆ ల్యాబ్ కేవలం శాంపిల్స్ సేకరించి కేంద్రంగా మాత్రమే ఉందని అధికారులు తెలిపారు. పలు ప్రయివేట్ ఆసుపత్రులను కూడా తనిఖీ చేశారు. తనిఖీల్లో దువ్వూరు మెడికల్ ఆఫీసర్ హెచ్.సురేష్‌బాబు, డాక్టర్ హేమలత, ఎంపిహెచ్ఈఒ పి.రాజగోపాల్, సూపర్‌వైజర్లు కె.వీరాంజనేయులు, వెంకటేశ్వర్లు, సువర్ణ పాల్గొన్నారు.

అల్లాడుపల్లె దేవస్థాన చైర్మన్‌గా వీరనారాయణ యాదవ్

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని అల్లాడుపల్లె వీరభద్రస్వామి దేవస్థానం ఆలయ కమిటీని దేవాదాయ శాఖ ఎంపిక చేసింది. అల్లాడుపల్లె గ్రామానికి చెందిన ఎంఎల్ఎస్ ఇన్స్పెక్టర్ ఎంపిక పెరుగు వీర నారాయణ యాదవ్‌ను ఆలయ చైర్మన్‌గా ఎంపిక చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.



కమిటీ సభ్యులుగా ఆర్.వీరారెడ్డి, జిసిజ వీరారెడ్డి, పి.పార్వతి, కే.ఆదిలక్ష్మి, డి.పావని, పి.చెన్నమ్మ, వి.గుర్రమ్మ, వి.ఓం మహేశ్వర్‌రెడ్డి, బి.జగన్నాథరెడ్డి, వి.నరేంద్రశర్మను నియమించారు. ఆలయ చైర్మన్ పెరుగు వీర నారాయణ యాదవ్ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ట్రేడ్ యూనియన్ జనరల్ సెక్రటరీగా, వైస్ ప్రెసిడెంట్, ఓబిసి జనరల్ సెక్రటరీగా, ఎన్జీఓ సంఘ నాయకులుగా పేరు సంపాదించారు. గతంలో చంద్రన్న పెళ్లి కానుక, ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అల్లాడుపల్లె దేవస్థానం చైర్మన్ తమను ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు నారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

దళారీ వ్యవస్థలో రైతులకు అన్యాయం



మార్కెట్ యార్డ్ వద్ద ఆందోళన చేస్తున్న చీనీ రైతులు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

దళారీ వ్యవస్థలో రైతులకు అన్యాయం జరుగుతోందని, గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని నియోజకవర్గంలోని చీనీ రైతులు ఆందోళనకు దిగారు. సోమవారం స్థానిక మార్కెట్ యార్డులో చీనీ వేలం పాటలో వ్యాపారులంతా ఒక్కటై రైతుకు గిట్టుబాటు ధర కాకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు జోక్యం చేసుకొని గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు నిరసన తెలిపారు. వ్యాపారులు తీరు మారకపోతే వేలం పాటలు అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. తమకు కనీస గిట్టుబాటు ధర లేకపోతే మార్కెట్ యార్డుకు తాళాలు వేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మార్కెట్లో వ్యాపారస్తులందరూ సిండికేట్ రైతులను నిండా ముంచుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికే చాలామంది రైతులు గిట్టుబాటు ధర లేక చెట్లను నరికేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవస్థ మారక పోతే రైతులకు ఆత్మహత్యలు తప్పవని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారులు తోటల వద్దకే వచ్చి కొనుగోలు చేసేవారన్నారు. ప్రస్తుతం పులివెందుల చీనీ మార్కెట్ యార్డులో వ్యాపారులంతా ఏకమై రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. మరోవైపు.. రైతులకు గిట్టుబాటు కాకపోతే అనంతపురం మార్కెట్ యార్డుకు తీసుకు పోండి అని వ్యాపారస్తులు ఉచిత సలహా ఇస్తున్నారని రైతులు ఆగ్రహిస్తున్నారు.

రైతులు కడుపు కాలే వ్యాపారస్తులను నిలదీశారు : వైసిపి

పులివెందుల రూరల్ : రైతులకు కడుపు కాలె మార్కెట్ యార్డ్‌లో వ్యాపారులను నిలదీశారని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి, బాల అశ్వర్ధరెడ్డి పేర్కొన్నారు. పులివెందుల మార్కెట్ యార్డ్‌లో సోమవారం చీనీ రైతులు చేసిన ఆందోళనను ఉద్దేశించి వారు పాత ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 నుంచి 24 ఆగస్టు వరకు చీనీ కాయలు రూ.30 నుంచి రూ.45 వేల వరకు పలికేవని, ప్రస్తుతం రూ.పదివేల నుంచి రూ.12వేలు కూడా పలుకడంలేదన్నారు. రైతులు చేస్తున్న నిరసన కార్యక్రమంలో వైసిపి నాయకులు రైతుల ముసుగులో రావాల్సిన అవసరం ఏముందన్నారు. అక్కడికి వచ్చిన వారంతా రైతులేనని తెలిపారు. రైతులకు మేలు చేసేలా కూటమి నాయకులు చూడాలని సూచించారు. తెలంగాణ నుండి కూడా పులివెందులకు వచ్చి చీనీ కాయలు అమ్ముకొని పోయిన పరిస్థితులు గత ప్రభుత్వంలో ఉన్నాయన్నారు. వెంటనే ప్రభుత్వాలు స్పందించి రైతులకు గిట్టుబాటు ధర అందించాలని వారు డిమాండ్ చేశారు.

చీనీ రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం : బిటెక్ రవి

కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి, చీనీ రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి పేర్కొన్నారు. సోమవారం మార్కెట్ యార్డ్‌లో ఉన్న చీనీ రైతులతో ఆయన మాట్లాడారు. సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం బిటెక్ రవి విలేకరులతో మాట్లాడుతూ రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు సరైన గిట్టుబాటు ధరలు కల్పిస్తామన్నారు. రైతులను దళారులు మోసం చేస్తే సహించేది లేదన్నారు. ఎవరికి నష్టం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రేడింగ్ వ్యవస్థను అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. మార్కెట్ ఎట్టి పరిస్థితుల్లో రాత్రిళ్లు జరగదన్నారు. ఉదయం నుంచి సాయంత్రం 4గంటల వరకే మార్కెట్ ఉంటుందన్నారు. త్వరలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో కొత్త పాలకవర్గం ఏర్పాటు జరిగిందని, మార్కెట్ అధికారులు, రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటామన్నారు. స్టోరేజీల ఏర్పాటుకు సిఎం చంద్రబాబు కుడా సానుకూలంగా ఉన్నారన్నారు. రైతుల ముసుగులో వైసిపి వాళ్లు ఇక్కడ ఏదైనా చేస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు. నిజంగా పంట పండించే రైతుకు ఇక్కడ కొట్లాడే హక్కు ఉందన్నారు. వ్యాపారులతో మాట్లాడి రైతులకు మంచి ధర వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, హై లెవెల్ కెనాల్ చైర్మన్ జోగిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్నరెడ్డి ప్రసాద్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో పారిశుధ్యం అధ్వానం



పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన చేస్తున్న తులసిరెడ్డి, నాయకులు

ప్రజాశక్తి - వేంపల్లె

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుధ్యంపై వివిధ కార్యక్రమాల పేరుతో ఊదరగొడుతున్నా, క్షేత్రస్థాయిలో పారిశుధ్యం చాలా అధ్వానంగా ఉందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. వేంపల్లె గ్రామ పంచాయతీని కూటమి ప్రభుత్వం మరో తురకపాలెం చేయవద్దని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి, పులివెందుల పార్టీ సమన్వయ కర్త ధ్రువకుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తులసిరెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్యం మెరుగు పరచాలంటూ నల్ల జెండాలతో కాంగ్రెస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఇఓపిఆర్డి రామమోహన్‌రెడ్డితో పంచాయతీ కార్మికుల జీతాలు, పారిశుధ్యంపై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం మురికి ఆంధ్రప్రదేశ్‌గా, అనారోగ్యాంధ్ర ప్రదేశ్‌గా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు వేంపల్లె మేజర్ గ్రామ పంచాయతీ దుస్థితే నిదర్శన మన్నారు. వేంపల్లె మేజర్ గ్రామపంచాయతీకి ఆరు నెలలుగా రెగ్యులర్ ఇఒ లేడని చెప్పారు. వచ్చిన వారు నాలుగు రోజుల్లోనే సెలవు పెట్టి వెళుతున్నారన్నారు. గతంలో ముగ్గురు ఇఒలు అవినీతి ఆరోపణపై సస్పెండ్ అయ్యారని పేర్కొన్నారు. కూటమి నేతలతో అధికారులు రావాలంటే జంకుతున్నారని తెలిపారు. పారిశుధ్య సిబ్బంది నాలుగు రోజులుగా సమ్మెలో ఉన్నా అధికారులు, కూటమి నేతలు పట్టిం చుకోక పోవడం దారుణమన్నారు. రోడ్లన్నీ చెత్తా చెదారం, మురుగు నీటితో నిండి పోవడంతో పందులు, కుక్కలు, ఆవులు, దోమలతో ప్రజలు సహజీవనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యలో నిలిచి పోయిన పలు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, వేంపల్లె, చక్రాయ పేట, వేముల మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, రామాంజనేయరెడ్డి, వెంకటేశు, అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు, బద్రీనాథ్, వేమయ్య, రవి, వినయ్, రాఘవయ్య, బండారు వెంకటేశు, తోపురెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బ్యాంకు శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ సాయి, చెన్నకేశవ, ఆదిల్, శివ, వెంకయ్య, నాని, విజయ్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



సిబ్బందితో సమీక్షిస్తున్న జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మొద్దీన్

ప్రజాశక్తి - వేముల

సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్యశాఖాధికారి ఖాజా మొద్దీన్ సూచించారు. వేముల పిహెచ్‌సిలో సోమవారం ఆయన సిబ్బందితో సీజనల్ వ్యాధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాజా మొద్దీన్ మాట్లాడుతూ దోమల కాటువల్ల వచ్చే వ్యాధులు, నివారణ పద్ధతులు, పరిశుభ్రత ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలన్నారు. నీటి నిల్వలు ఉన్న ప్రదేశాలను గుర్తించి, వాటిని తొలగించే చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శరణ్య, సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సూపర్‌వైజర్ పాల్గొన్నారు.

- ఆర్ఎంపిలు అర్హతకు మించి వైద్యం చేస్తే చర్యలు

వేంపల్లె : ఆర్ఎంపిలు అర్హతకు మించి వైద్యం చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఖాజా మొద్దీన్ పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆర్ఎంపిలు నిర్వహించే వైద్యశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్ఎంపిలకు పలు సూచనలు చేశారు. ఆర్ఎంపి ప్రథమ చికిత్సలు మాత్రమే నిర్వహించాలని ఆదేశించారు. క్లీనిక్ ముందు ప్రథమ చికిత్స అనే బోర్డు రాసుకోవాలని సూచించారు. ప్రథమ చికిత్స కేంద్రంలో మంచాలు, ఐవి స్టాండ్స్, ఐవి ఫ్లూయిడ్స్, నెబు లైజర్, ఎక్కువ మొత్తంలో మందులు ఉండకూడదని హెచ్చరించారు. అర్హతగల (ఎంబీబీఎస్) వైద్యులు సూచించిన మందులు, ఇంజక్షన్ల గురించి రోగికి సలహాలు ఇవ్వాలని తెలిపారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, వైద్య సిబ్బంది నరేష్ పాల్గొన్నారు.

వ్యక్తిగత, పరిసరాల శుభ్రత ముఖ్యం

తొండూరు : ఆరోగ్యానికి వ్యక్తిగత, పరిసరాల శుభ్రత ముఖ్యమని పిహెచ్‌సి వైద్యాధికారి ఆరిఫుల్లా సూచించారు. తొండూరు వెనుకబడిన బాలుర వసతి గృహంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారి ఫరూక్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరిఫుల్లా మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన విద్యార్థులను ప్రత్యేక గదిలో ఉంచాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని ఇవ్వాలన్నారు. ఒఆర్ఎస్ ద్రావణం కలిపిన నీరు, మందులు ఖచ్చితంగా మింగించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, ఆరోగ్య కార్యకర్తలు సతీష్, నాగేశ్వరమ్మ, ఆశా కార్యకర్త, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎటిఎం కార్డు మార్చి నగదు దోపిడీ

ముద్దనూరు : నాలుగు రోడ్ల సమీపంలో ఉన్న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎటిఎంలో నగదు డ్రా చేసేందుకు వెళ్లిన బాబా ఫక్రుద్దీన్ ఎటిఎం మార్చి గుర్తు తెలియని దుండగుడు నగదు దోచుకున్నాడు. భాదితుని వివరాల ప్రకారం.. యామవరం గ్రామానికి చెందిన బాబా ఫక్రుద్దీన్ డబ్బు విత్ డ్రా చేసేందుకు ఎటిఎంలోకి వెళ్లాడు. మరో గుర్తు తెలియని వ్యక్తి ఎటిఎంలోకి ప్రవేశించి ఎటిఎం కార్డు పిన్ నెంబర్ మార్చు కోవాలని మోసపూరిత మాటలు చెప్పాడు. పిన్ నంబర్ మార్చాలని బాబా ఫక్రుద్దీన్ ఎటి ఎం తీసుకుని నకిలీ ఎటి ఎం కార్డు ఇచ్చి బాబా ఫక్రుద్దీన్ ఎటిఎం దొంగలించాడు. చిలంకూరు ఎటి ఎంలో రూ. 30వేలు డ్రా చేశాడు. స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు భాదితుడు తెలిపాడు.



ఎటిఎంలో అనుమానిత వ్యక్తి



రికార్డులను పరిశీలిస్తున్న మండల అధికారులు

ఎరువులు అధిక ధరకు అమ్మితే చర్యలు

ప్రజాశక్తి - వేముల

ఎరువులు అధిక ధరలకు అమ్మితే దుకాణాన్ని సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరించారు. వేములలో సోమవారం తహశీల్దార్ లక్ష్మీ, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, ఎఒ జిపి ఓబులేస్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే విక్రయించాలని సూచించారు. ఈ క్రాప్ కూడా ప్రతి రైతూ తప్పని సరిగా చేసుకోవాలని వివరించారు. గోడౌన్లో ఎరువుల నిలువలను తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ, ఎరువులు నిలువల వివరాలు తప్పనిసరి అని దుకాణం యాజమాన్యానికి సూచించారు. ఎరువుల నిల్వలు, ధరలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. వీఆర్వో మనోహర్, ఏఈఓ సురేష్, వీఆర్ఏ ఆశ పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

చాపాడు : గత పది రోజులుగా యూరియా అందుబాటులో లేక ఇబ్బందులు పడిన రైతులకు కాస్త ఊరట లభించింది. సోమవారం మండల పరిధిలోని చిన్న గురువలూరు, పల్లవోలు, చాపాడు రైతు సేవా కేంద్రాల్లో యూరియాను పంపిణీ చేశారు. ప్రయివేట్ దుకాణాల్లో యూరియాను అందుబాటులో ఉంచారు. చిన్న గురుగులూరులో ఎన్ని ఎకరాలు ఉన్నప్పటికీ పాసు పుస్తకానికి ఒక బస్తా యూరియా మాత్రమే అధికారులు పంపిణీ చేశారు. 5 అంతకంటే ఎక్కువ ఎకరాల పొలం ఉన్న రైతులు తమకు ఒక బస్తా యూరియా ఏ విధంగా సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయివేట్ దుకాణాల్లో మాత్రం ప్రతి రైతుకు రెండు బస్తాల వరకు యూరియాను అందజేశారు. మిగిలిన రైతు సేవా కేంద్రాల్లో మంగళ, బుధవారాల్లో యూరియాను పంపిణీ చేస్తామని వ్యవసాయ అధికారి దేవి పద్మలత తెలిపారు. రైతు సేవా కేంద్రాలకు యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.

కార్యకర్త కుటుంబానికి జనసేన ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మైదుకూరు రూరల్

జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్త మైదుకూరు పట్టణానికి చెందిన మద్దు సుబ్బయ్య కుటుంబానికి జనసేన పార్టీ రూ.ఐదు లక్షలు ఆర్థికసాయం చేసింది. మద్దు సుబ్బయ్య ప్రమాదవశాత్తూ మృతి చెందగా, ఆ కుటుంబానికి జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పాళం లక్ష్మీ నరసయ్య ద్వారా సోమవారం సుబ్బయ్య ఇంటికెళ్లి ఆయన భార్య రమణమ్మకు పార్టీ సీనియర్ నాయకులు గోశెట్టి చిలుంగారి కృష్ణమూర్తి, పార్టీ కేంద్ర కార్యాలయ ప్రతినిధుల సమక్షంలో ఆ ఆర్థికసాయం అందజేశారు. అనంతరం రమణమ్మ మాట్లాడుతూ మా కుటుంబానికి జనసేన పార్టీ తరపున ఆర్థికసాయం అందించిన పవన్‌కల్యాణ్ రుణం తెచ్చుకోలేనిదన్నారు. మైదుకూరు నియోజక వర్గం నాయకులు పాశం లక్ష్మీ నరసయ్యకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు మేకల విశ్వేశ్వరయ్య, రామచంద్రుడు, మద్దూరి కృష్ణయ్య, పాశం కొండయ్య, జయరాముడు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : స్థానిక టిజిపి రోడ్డు కొత్త బసాపురంలో కొక్కు శ్రీకాంత్ కుటుంబానికి జనసేన పార్టీ తరపున రూ.ఐదు లక్షలు ఆర్థికసాయం అందించినట్లు మైదుకూరు నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జి పి. మల్హోత్రా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొక్కు శ్రీకాంత్ జనసేన కార్యకర్తగా పార్టీ సభ్యత్వం ఉందన్నారు. కొద్ది నెలల క్రితం శ్రీకాంత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడన్నారు. పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ ఆవేదనతో శ్రీకాంత్ కుటుంబానికి ఆర్థికసాయం మంజూరు చేశారని తెలిపారు. సోమవారం శ్రీకాంత్ అమ్మ కొక్కు మల్లీశ్వరికి ఆమె నివాసంలో చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె పి.మల్హోత్రా, కొక్కు రవిరాయల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ధరిమి శెట్టి మురళి, జె.నాగరాజు, అంకాని వెంకటేశ్వర్లు, జనసేన వార్డు మెంబర్ రాజేష్, అంబిశెట్టి వెంకటసుబ్బయ్య, పసుపులేటి వెంకటసుబ్బయ్య, మల్లేపల్లి వెంకటేష్, కటారు శివ, ఆకుల శివ, మంగళగిరి ఆఫీసు నుంచి సభ్యులు పాల్గొన్నారు.

అన్నదాతకు అండగా నేడు వైసిపి ర్యాలీ

ప్రజాశక్తి - వేముల

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు మంగళవారం జరగబోయే అన్నదాత పోరు కార్యక్రమానికి రైతులు తరలిరావాలని వైసిపి నాయకులు పిలుపునిచ్చారు. ఆ మేరకు సోమవారం వారు స్థానిక బస్టాండ వద్ద పోస్టర్లను ఆవిష్కరించారు. పులివెందులలో పార్టీ కార్యాలయం నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకు ర్యాలీ ఉంటుందన్నారు. కార్యక్ర మంలో వైసిపి మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి, జడ్పిటిసి కోకటం వెంకట బయపురెడ్డి, చల్ల వెంకట నారాయణ, నారు బోయిన గంగాధర యాదవ్, చందా మల్‌రెడ్డి, పేర్ల రామ సుబ్బారెడ్డి, సాకే నాగప్ప, యర్రగొర్ల చలపతి, నారు బోయిన ఆంజ నేయులు, కలంకుంట్ల రాఘవరెడ్డి, మర్రిబోయిన లక్ష్మీ నారాయణ, మున్నీరు, సాహిల్, పుల్లారెడ్డి, శాసనగారిపల్లి నాయుడు, గంగిరెడ్డి, నబీరసూల్, జెర్మియా, గంగులయ్య, శివ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, NALASINGU SIDDAIAH (Old name) S/o. NALLASINGU GANGANNA, D.No. 4-239, V-Rajupalem, Chapadu Mandal, CUDDAPAH District-516355. Here by change my name to **NALLASINGU SIDDAIAH** (New Name) for all purposes.

ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No. 342/2024

వల్లంకొండు గణేష్ కుమార్, S/o మల్లికార్జున, లక్ష్మీనగర్, మైదుకూరు రోడ్డు, ప్రొద్దుటూరు. ...వాది

Vs

పల్లెపోతుల సత్యనారాయణ శెట్టి, S/o శ్రీనివాసులు శెట్టి, డోర్ నెం.18/339, రంగయ్య గారి సత్రం వీధి, ప్రొద్దుటూరు, వైయస్ఆర్ కడప జిల్లా. ...ప్రతివాది

దావా సమను

పై దావాలో తెలిపిన మొత్తం ప్రతివాది అయిన నీ వద్ద వసూలు చేసుకొనుటకు వాది డిక్రీ కోరి పై కోర్టులో దావా దాఖలు చేసియున్నాడు. ప్రతివాది అయిన నీకు అనేక మార్లు సమను జారీ చేసినను నీవు తీసుకొనక తప్పించుకొని తిరగడము వలన 03.11.2025 పగలు 10.30 గంటలకు నీవు ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెయును. లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మాణము చేయు దురని ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్. రామలింగేశ్వర రెడ్డి

వాది తరపు న్యాయవాది, ప్రొద్దుటూరు.

ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No. 341/2024

వల్లంకొండు సత్యం, S/o సుబ్బరాయుడు, లక్ష్మీనగర్, ప్రొద్దుటూరు. ...వాది

Vs

పల్లెపోతుల సత్యనారాయణ శెట్టి, S/o శ్రీనివాసులు శెట్టి, డోర్ నెం.18/339, రంగయ్య గారి సత్రం వీధి, ప్రొద్దుటూరు, వైయస్ఆర్ కడప జిల్లా. ...ప్రతివాది

దావా సమను

పై దావాలో తెలిపిన మొత్తం ప్రతివాది అయిన నీ వద్ద వాది వసూలు చేసుకొనుటకు డిక్రీ కోరి పై కోర్టులో దావా దాఖలు చేసియున్నాడు. నీకు అనేక మార్లు సమను జారీ చేసినను తీసుకొనక తప్పించుకొని తిరగడము వలన 15.10.2025 పగలు 10.30 గంటలకు నీవు ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెయును. లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మాణము చేయు దురని ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్. రామలింగేశ్వర రెడ్డి

వాది తరపు న్యాయవాది, ప్రొద్దుటూరు.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KADAPA

O.S.No. 453 /2011

Sri Munaga Rangaiah. ...Plaintiff

Vs

3. Smt. B.Adilakshmi, wife of Sri B.Sivaiah, aged about 45 years, Hindu, Housewife,
4. Kum. B.Siva Nandini, daughter of Sri B.Sivaiah, aged about 20 years, Hindu,
Sri B.Bharat Kumar, son of Sri B.Sivaiah, aged about 19 years, Hindu,

Defendants No.3 to 5 are residing at Door No.8/415-5, Prakash Nagar, Kadapa City (Defendants 3 to 5 are added as per orders in I.A.No.726/2018, dated 05-08-2019) ...Defendants No. 3to5

NOTICE TO DEFENDANTS NO. 3 TO 5

ఇందుమూలముగా 3 నుండి 5 ప్రతివాదులు అయిన మీకు తెలియజేయడం ఏమనగా వాది మీ పై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా మీ నోటీసుకు గాను 25.09.2025వ తేదీన వాయిదా వన్నది. కావున మీరు 25.09.2025వ తేదీన ఉదయం 10:30 AM గంటలకు పై తెలిపిన మహారాజా శ్రీ కోర్టు నందు స్వయముగా గాని లేక వకీలు ద్వార గాని హాజరై ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుసుకోవలేను. లేనిచో రాజా శ్రీ కోర్టు వారు మీ పై పరోక్షంగా తీర్మానించబడును.

//By Order of the Court//

S.S.D.RAMA SWAMY

Advocate of Plaintiffs

Kadapa City. Cell No. 9849410091.

మహారాజ శ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, కదిరి

I.A 156/2021 in O.S 532/2021

Between:

లింగాల నరసింహారెడ్డి S/o నారాయణరెడ్డి D.No 2-5 జౌకల H/o చలమకుంట్లపల్లి, పందులకుంట (పోస్టు), కదిరి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ...పిటీషనర్/వాది

AND

దేశాయి బయపరెడ్డి S/o వెంకటరెడ్డి, D.No 4-203, సత్యసాయి వీధి, పులివెందల,వై.ఎస్.ఆర్ కడప జిల్లా. ...రెస్పాండెంట్/ప్రతివాది

రెస్పాండెంట్‌కు నోటీసు

పై అర్జీలో పై కోర్టువారు మీ హాజరు నిమిత్తమై 23-10-2025వ తేదికి వాయిదా వేసివున్నారు. కావున మీరు 23-10-2025వ తేదీన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు కావలమును. అట్లు హాజరు కాని పక్షములో పై అర్జీని మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

స్థలం: కదిరి

వాయిదా: 23-10-2025

శ్రీ.కె.నరేంద్ర, బి.బి.ఎ., యల్.యల్.బి

పిటీషనర్‌తరపు వకీలు,

కదిరి

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, కదిరి

O.S NO:532/2021

Between:

లింగాల నరసింహారెడ్డి S/o నారాయణరెడ్డి, D.No 2-5 జౌకల H/o చలమకుంట్లపల్లి, పందులకుంట (పోస్టు), కదిరి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా ...వాది

AND

దేశాయి బయపరెడ్డి S/o వెంకటరెడ్డి, D.No 4-203, సత్యసాయి వీధి, పులివెందల, వై.ఎస్.ఆర్ కడప జిల్లా. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమను

పై దావాలో పై కోర్టువారు మీ హాజరు నిమిత్తమై 23-10-2025వ తేదికి వాయిదా వేసినారు. కావున మీరు ఆరోజు ఉదయం 10:30గం॥లకు మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు కావలయును. అట్లు హాజరు కాని పక్షములో పై దావాను మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

స్థలం: కదిరి

వాయిదా: 23-10-2025

శ్రీ.కె.నరేంద్ర, బి.బి.ఎ., యల్.యల్.బి

వాదితరుపుతరపు వకీలు,

కదిరి.

FORM NO. 14

[See Regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER - I/II

DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)

1st Floor, Triveni complex Abids, Hyderabad 500001

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC/1953/2017 22-08-2025

Karnataka Bank Limited
Versus
Sri Venkata Ramana Mopuru And Others

To

(CD 1) Sri. Venkata Ramana Mopuru, S/o Sri Pedda Balaiah, D.No.10/57-2,Devuni Kadapa, Kadapa-516 001, YSR District.

(CD 2) Shri. Sudhakar Mopuru, S/o Sri Venkata Ramana M, D.No.10/57-2,Devuni Kadapa, Kadapa-516 001, YSR District.

(CD 3) Smt. Ramalakshumma M, W/o Sri Venkata Ramana Mopuru, D.No.10/57-2, Devuni Kadapa, Kadapa-516 001 , YSR District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)** in **OA/1698/2017** an amount of **Rs.14,82,553.00 (Rupees Fourteen Lakhs Eighty Two Thousands Five Hundred Fifty Three Only) along with pendentellite and future** interest **@ 15.5 % simple Interest yearly w.e.f 21.06.2017** till realization and costs of **Rs 0 (Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3.You are hereby ordered to declare on an affidavit the particulars of yours Assets on or before the next date of hearing.

4.You are hereby ordered to appear before the undersigned **on 17/10/2025 at 10:30 a.m.** for further proceedings.

5.In addition to the sum aforesaid, you will also be liable to pay:

(A) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.

(B) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal ,on this date:**22/08/2025**

RECOVERY OFFICER

DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)